ప్రజలపై ఇంత క్రూరత్వమా?

- మహిళలు ఇంట్లో ఉండగానే బుల్డోజర్‌తో కూలుస్తరా?
- బీఆర్ఎస్ గురుకుల బాటతోనే సర్కారులో చలనం: కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు ప్రజలపై క్రూరంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. 'మీ కుటుంబంపై ఇలాగే జరిగితే మీరు ఊరుకుంటారా రాహుల్ గాంధీ జీ?' అని నిలదీశారు. అమానవీయంగా వ్యవహరించే ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు దిగుతుందని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. తెలంగాణలో ఇద్దరు మహిళలు తమ ఇంట్లోనే ఉన్నప్పుడు ఇంటి ముందు భాగాన్ని బుల్డోజర్‌తో క్రూరంగా కూల్చివేయడం కలిచివేస్తున్నదని, వారికి ఏమన్నా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

నాణ్యమైన భోజనం పెట్టండి

బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టడంతో కాంగ్రెస్ సర్కారులో ఎట్టకేలకు కదలిక వచ్చిందని, దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు.. ఇప్పుడు తీరిగ్గా గురుకులాల బాటపట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చి, సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రుల్లో ఆవేదనకు తెరలేపారని మండిపడ్డారు. 'గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు నాణ్యమైన బువ్వపెట్టి కడుపులు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మందీ మార్బలంతో దండయాత్ర కాదు.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి' అని హితవుపలికారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు శిఖరాలను అధిరోహిస్తే.. ఏడాది కాంగ్రెస్ పాలనలో దవాఖాన బెడ్లను ఎక్కించారని విమర్శించారు. 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ' అని వాపోయారు.

సిధారెడ్డి నిబద్ధత చరిత్రలో చిరకాలం

- పారితోషికం, ఇంటి జాగను తిరస్కరించడం తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో మైలురాయి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రముఖ కవి నందిని సిధారెడ్డికి ప్రశంసలు

కవి, రచయిత నందిని సిధారెడ్డిని అల్వాల్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, దేవీప్రసాద్, దాసోజు శ్రవణ్ ఉన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వజూపిన రూ.కోటి నగదు పారితోషికం, ఇంటిజాగను ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తిరస్కరించడం తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణలో సిధారెడ్డి చూపిన నిబద్ధత, తెగువ తెలంగాణ చరిత్రలో చిరకాలం నిలిచి ఉంటుందని చెప్పారు. సిధారెడ్డి నిర్ణయంపై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ సాహితీ ఉద్యమంలో ప్రముఖ పాత్రపోషించిన కవి, రచయిత నందిని సిధారెడ్డిని శనివారం అల్వాల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యమ స్మృతులను నెమరువేసుకున్నారు. ప్రభుత్వమే తెలంగాణ అస్తిత్వంపై కుట్రలు చేస్తున్న తరుణంలో తెలంగాణ సమాజానికి నందిని సిధారెడి గట్టి సందేశం ఇచ్చారని తెలిపారు. 'తెలంగాణ బిడ్డలు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్ని త్యాగాలకైనా వెనకాడరని సిధారెడ్డి తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయం సమాజానికి గొప్ప సందేశం ఇచ్చింది. తెలంగాణ అస్తిత్వంపై సాగుతున్న దాడుల నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండి తమ హక్కులను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ సమాజం మరోసారి ఐక్యంగా పోరాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో కవులు, కళాకారులు ఎప్పుడూ ముందుంటారు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డి తన సాహిత్యాన్ని కేటీఆర్‌కు అందజేశారు. ఎమ్మెల్సీ దేవపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు దేవీ ప్రసాద్, గజ్జెల నగేశ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, పార్టీ సీనియర్ నేతలు దాసోజు శ్రవణ్‌కుమార్, కొణతం దిలీప్ పాల్గొన్నారు.

మత్స్య సంఘాల ఎన్నికలు నిర్వహించండి

సహకార సంఘ ఎన్నికల మండలికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాల్లోని గ్రామ, జిల్లాల ప్రాథమిక మత్స్యకారుల సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సహకార సంఘ ఎన్నికల మండలిని హైకోర్టు ఆదేశించింది. సెప్టెంబరు 23న ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి నాలుగు వారాల్లో ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. గడువు తీరినప్పటికీ ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదంటూ ముత్రాసి/ముదిరాజ్ తెగకు చెందిన బీ మల్లేశం సహా ఎనిమిది మంది వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ విచారించారు. ఐదేండ్ల గడువు ముగిసిన తర్వాత 12 జిల్లాల్లోనే ఎన్నికలు నిర్వహించారని, మిగిలిన 21 జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ల తరపు న్యాయవాది చెప్పారు.

లోకం పోకడ

ఎక్కడ దొరికారే మీరు నాకు?! అన్నయ్యతో పోటీపడి పనిచేయమంటే నువ్వుఇలా అర్థం చేసుకున్నావా?

అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు 3,28,499 కోట్లు
- హామీలు అమలు చేయలేక అసత్య ఆరోపణలు
- మీడియాతో మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

హనుమకొండలో మీడియాతో మాట్లాడుతున్న సిరికొండ మధుసూదనాచారి. చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు

హనుమకొండ, డిసెంబర్ 14 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ సర్కారు తప్పుడు ప్రచారం చేస్తున్నదని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన శ్వేతపత్రంలో గత బీఆర్ఎస్ సర్కారు రూ.6.70 లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు లెక్కలు చూపిందని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయలేకనే అప్పులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్ ఆఫ్ ఇండియా ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలోని రూ.72,658 కోట్ల అప్పును పదేండ్ల క్రితం ఏర్పాటైన బీఆర్ఎస్ ప్రభుత్వం స్వీకరించిందని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రూ.5,118 కోట్లు అప్పు చేసిందని, ప్రస్తుతం అది రూ.80 వేల కోట్లు దాటిందని విమర్శించారు. స్థూలంగా తెలంగాణ అప్పు మొత్తం రూ.4,28,540 కోట్లుంటే, అందులో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 3,28,499 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. ఇన్నాళ్లు రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ చేసిన ప్రచారం తప్పని ఆర్‌బీఐ హ్యాండ్ బుక్ ద్వారా నిరూపితమైందని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌ను విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో కూల్చివేతలు, ప్రేలాపనలు, ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికీ రూ.లక్ష లోపు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు ఇస్తలేరని దుయ్యబట్టారు. హీర్యా నాయక్ అనే రైతు చేతులకు బేడీలు వేశారని, ప్రశ్నిస్తే జైల్లో వేస్తామనే ధోరణిలో సీఎం ఉన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించడం లేదని, ఆయన ఇంకా ప్రతిపక్ష నేత అనుకొనే మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్ తన భాష, వ్యవహారాన్ని మార్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయామని గమనించారని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు మంచి చేయాలని, లేదంటే వారే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రేవంత్ సర్కార్ విఫలం

విద్యార్థులతో కమిటీ అనాలోచితం

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కారు విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో విమర్శించారు. నాణ్యమైన భోజన వసతి కల్పించి, మంచి స్టడీ మెటీరియల్ అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. విద్యార్థులు వంటగదిపై దృష్టి ఉండేలా సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైందని కాదని, గురుకుల విద్యార్థులతో కమిటీ వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. చదువుకునే విద్యార్థుల దృష్టి చదువుమీద ఉండాలా? వంటల గదిలో ఉండాలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన తప్పులను విద్యార్థులపై వేయాలనే విధంగా ఈ నిర్ణయం ఉన్నదని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తే వారి ధ్యాస చదువుపైనే ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్ పోరాటంతోనే గురుకుల బాట

బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాలు

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తేతెలంగాణ): గురుకులాల్లో అధ్వాన పరిస్థితులపై బీఆర్ఎస్ కొంతకాలంగా చేస్తున్న పోరాటంతోనే ప్రభుత్వం గురుకులాల బాట పట్టిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఒక ప్రకటనలో తెలిపారు. పలువురు గురుకుల విద్యార్థులు మరణించినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకులాల్లో సమస్యలను వెలికితీసినా రేవంత్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా గురుకులాల్లో మెరుగైన వసతులతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

THAMARAI INTERNATIONAL SCHOOL
Thamarai Nagar, Karunthattankudi (PO), THANJAVUR & KUMBAKONAM ☎:04362-253360/62/64
www.thamaraischools.org ; careers@thamaraischools.org

WALK IN INTERVIEW

❖ IIT / NEET Faculty
(Physics, Chemistry, Botany, Zoology, Mathematics)
❑ M.Sc / B.Tech from reputed institutes like IIT/NIT/IISc etc.,(Qualifications as per CBSE norms with 5 years of experience)
❑ IIT JEE(Main) - ₹ 14,00,000 to 18,00,000
❑ NEET - ₹ 14,00,000 to 18,00,000
❑ IIT JEE (Advanced) - ₹ 20,00,000 to 24,00,000
❋ Salary will match with experience, expertise and skills.
❋ Perks like free accommodation, food and Child education will be provided.
❋ Selected Candidates will be given " Offer of appointment " on the spot.

Date : 14th & 15th December 2024 - Between 9:30 am and 5:00 pm
Venue : TAJ MAHAL HOTEL
3-6-784/227, Main Road, Beside Narayanaguda Flyover, Narayanaguda, Hyderabad, Telangana - 500029
☎-040 2763 7835 / 36 / 37 / 38

బహిరంగ ప్రకటన

తేది: 14-12-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తి కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తి వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలం కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తి నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తి నందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్ మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్స్/AGPA మొ॥ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

ఆస్తుల వివరణ	యజమానుల పేరు
మున్సిపల్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ పద్ద గల, 496 చ.గజాల మొత్తం భూమి విస్తీర్ణంలో ఒక్కొక్కటి 82.66 చ.గజాల UDS భూమి గల **ఇం.నెం. 16-10-27/190, 16-10-27/189, 16-10-27/188, 16-10-27/187, 16-10-27/186 మరియు 16-10-27/185**తో **ఫ్లాట్ నెం. 31, 32, 33, 34, 35 & 36** కలిగిన **బ్లాక్ నెం. 6.**	**1. జొన్నకుంటి రమేష్ కుమార్,** తండ్రి: లేట్ J.రామయ్య; **2. R.V.చలపతిరావు,** 09-03-2017న మరణించారు. ప్రాతినిధ్యం వహించు అతని న్యాయ వారసులు: i) R.విజయలక్ష్మి, ii) A.సుధ, iii) శ్రీమతి V.సురేఖ & iv) R.రాజేంద్ర ప్రసాద్; **3. శ్రీమతి వంకమామిడి రామలక్ష్మి,** భర్త: V.కుటుంబరావు; **4. శ్రీమతి యార్లపాటి ప్రభావతి,** భర్త Y.దత్తాత్రేయులు; **5. శ్రీ మద్దిరాల విద్యాసాగర్,** తండ్రి: మద్దిరాల రామారావు; **6. శ్రీ తునికి రాజకుమార్,** తండ్రి: T.వెంకట రమణయ్య.
ఓల్డ్ మలక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం పద్ద గల, PTIN No. 1041605341 గల, 150 చ.గజాలు విస్తీర్ణం భూమి, గ్రౌండ్ ఫ్లోర్ గల **ఇం.నెం. 16-10-27/148/1 (పాత నెం. 16-10-27).**	**శ్రీమతి నస్రీన్ @ నస్రీన్ రషీద్,** భర్త: అబ్దుల్ రషీద్ మర్చంట్.

సం/- **(V. మనోహర్ రావు), అడ్వకేట్**
ప్లాట్ నెం. 399, రోడ్ నెం.81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033, **ఫోన్: 9849016333.**

హైదరాబాద్‌కు రేవంత్‌తో బ్యాడ్ ఇమేజ్!

- బీఆర్ఎస్ హయాంలో బ్రాండ్ ఇమేజ్
- డ్రీమ్ డెస్టినేషన్‌గా మార్చిన కేటీఆర్‌పై కేసు పెడ్తరా?: వాసుదేవరెడ్డి ఫైర్
- రేవంత్‌ది రాజకీయ కక్ష: కిశోర్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా హైదరాబాద్ నగరానికి బ్యాడ్ ఇమేజ్ వస్తుందని బీఆర్ఎస్ నేత, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి విమర్శించారు. తాము పదేండ్లు కష్టపడి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే, ఏడాదిగా రేవంత్ బ్యాడ్ ఇమేజ్ పెంచుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎకనమిక్ ఇంజిన్‌గా హైదరాబాద్‌ను బీఆర్ఎస్ తీర్చిదిద్దిందని, దానిని కోలుకోని విధంగా రేవంత్ దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఆ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచినందుకు మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. 'హైదరాబాద్‌కు ఫార్ములా రేస్ తీసుకురావాలన్న రెండు దశాబ్దాల కలను సాకారం చేసినందుకా? లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకా? ఆగమైతది అనుకున్న హైదరాబాద్‌ను నిలబెట్టినందుకా? యువతకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసినందుకా?' అని నిలదీశారు. కేసు పెట్టాల్సి వస్తే.. రేవంత్‌పైనే పెట్టాలని శనివారం ఎక్స్ వేదికగా వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత కిశోర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయ కక్షలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్టుకు కుట్రలు పన్నుతున్నట్టు అర్థమవుతున్నదని విమర్శించారు. ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను, ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ, ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్న కేటీఆర్‌పై కక్ష పెంచుకున్నారని ధ్వజమెత్తారు.

- లండన్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాభిషేకం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే శాఖ ఆధ్వర్యంలో లండన్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. కమ్యూనిటీ ఎఫైర్స్ చైర్మన్ రమేశ్ ఎసంపెల్లి, కార్యదర్శి సురేశ్ గోపతి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్నారై బీఆర్ఎస్ యూకే వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం హాజరయ్యారు.

మేడిగడ్డ బరాజ్‌ను వీక్షిస్తున్న పర్యాటకులు

మళ్లీ కేసీఆర్ సారే వస్తరు!

- ముందుచూపుతోనే మేడిగడ్డ కట్టిండు
- దీన్ని కాంగ్రెస్ నిరుపయోగంగా మార్చింది
- మేడిగడ్డను సందర్శించిన పర్యాటకుల మనోగతం

మహదేవపూర్, డిసెంబర్ 14 : రానున్న రోజుల్లో మళ్లీ కేసీఆర్ సారే అధికారంలోకి వస్తరని మేడిగడ్డ బరాజ్‌కు వచ్చిన పర్యాటకులు పేర్కొన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బరాజ్‌ను వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు సందర్శించి సంబురపడ్డారు. గతంలో ఇదే బరాజ్ భారీ వరదలను, ఇటీవల భూకంపాన్ని సైతం తట్టుకొని నిలబడిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఈ బరాజ్ నిండుకుండలా ఉండేదని, నేడు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ సుభిక్షంగా ఉండేదని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేవారని పేర్కొన్నారు. బరాజ్‌తో మారుమూల గ్రామాల్లోని బావులు, చెరువుల్లోకి నీరు చేరి పంటలు సమృద్ధిగా పండాయని, భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య లేకుండా పోయిందంటే అది కేసీఆర్ చలువేనని కొనియాడారు. అంతటి గొప్ప ప్రాజెక్ట్‌ను ఇలా రాజకీయాలకు బలి చేయడం దారుణమని అన్నారు. మళ్లీ కేసీఆర్ వచ్చి ఉంటే మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు పూర్తయి రైతులందరికీ మేలు జరిగి ఉండేదని తెలిపారు. బరాజ్ ఎడారిని తలపించేలా మారడాన్ని చూస్తే గుండె తరుక్కుపోతున్నదని ఆవేదన చెందారు. రానున్న రోజుల్లో మళ్లీ కేసీఆర్ సారే వస్తారని జోస్యం చెప్పారు.

మేడిగడ్డను నిరుపయోగంగా మార్చిన కాంగ్రెస్

కేసీఆర్ సారు ఎంతో ముందుచూపుతో రైతులు, ప్రజలకు తాగు, సాగు నీరందించేందుకు మేడిగడ్డ బరాజ్ నిర్మించారు. బరాజ్‌లో ఒక చిన్న కుంగుబాటును సాకుగా చూపి మొత్తం ప్రాజెక్టునే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా మార్చింది.

– శంకరమ్మ, మాజీ సర్పంచ్, మోటకొండూరు, యాదాద్రి

ప్రభుత్వం పేద కళాకారులను గుర్తించాలి

- ప్రభుత్వ నజరానాకు 9 మందినే ఎంపిక చేయడమేంటి?
- సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలకు సమాధానం చెప్పాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

రవీంద్రభారతి, డిసెంబర్ 14: కాంగ్రెస్ ప్రభుత్వం 9 మందినే కాకుండా 90 మంది ఉద్యమ పేద కళాకారులను గుర్తించి వారికి 300 గజాల ఇంటి స్థలంతోపాటు రూ. కోటి నజరానా ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆయన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వందలాదిమంది కవులు, కళాకారుల్లో 9 మందినే ఎంపిక చేయడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కళాకారుల ఎంపికకు గతంలో జ్యూరీ కమిటీ ఉండేదని గుర్తుచేశారు. గతంలో లబ్ధిపొందిన వారికే మళ్లీ నజరానా ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉద్యమమే ఊపిరిగా పోరాడిన పీడిత కుటుంబాలకు లబ్ధి చేకూరడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదని, అందుకే అర్హులను గుర్తించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ఒకే సామాజికవర్గం వారినే మెజార్టీ లబ్ధిదారులుగా గుర్తించారని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలతో పేద కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడు కాదా? ప్రొఫెసర్ జయశంకర్, గాదె ఇన్నయ్య, ననుమాస స్వామి గుర్తుకు లేరా? అని నిలదీశారు. నంది అవార్డు స్థానంలో గద్దర్ పేరు పెట్టడం, గద్దర్ కూతురు వెన్నెలకు సాంస్కృతి సారథి చైర్‌పర్సన్ ఇవ్వడాన్ని హర్షిస్తున్నట్టు తెలిపారు. ధూంధాంలో రసమయి బాలకిషన్, అంతడుపుల నాగరాజు కీలమని, ఎన్నోపాటలు రాసిన దరువు ఎల్లన్న, మిట్టపల్లి సురేందర్, దేవరకొండ సురేందర్, నేర్నాల కిశోర్‌ను ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. వరంగల్ శ్రీనివాస్, రాయపోలు ఎల్లన్న, కోదారి శ్రీనివాస్, విమలక్క, మిద్దె రాములు, చుక్క సత్తయ్య లాంటి గొప్ప కళాకారులు కనిపించలేదా? అని విమర్శించారు.

సీఎం తల్లి రూపంలో తెలంగాణ తల్లి..

బడుగు, బలహీనవర్గాల తల్లులకు వడ్డాణం, కిరీటం, పట్టుచీరలు ఉండవని, సీఎం రేవంత్‌రెడ్డి తల్లిని తెలంగాణ తల్లి రూపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మంద కృష్ణమాదిగ విమర్శించారు. ఇలాంటి విగ్రహాలను బడుగు, బలహీనవర్గాలు ఎందుకు అంగీకరించాలని ప్రశ్నించారు. పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన చాకలి ఐలమ్మ, సదాలక్ష్మి వంటి ఎంతో మంది తల్లుల రూపాలు ఎందుకు పెట్టలేదని, దీనిని పునఃసమీక్షించుకోవాలని సూచించారు. అణగారిన వర్గాలు అధికారంలోకి వస్తే పేదవర్గాల తల్లిని తెలంగాణ తల్లిగా తీసుకొస్తామని స్పష్టంచేశారు.

టీసీఆర్‌పీఏ అధ్యక్షుడిగా సంతోష్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (టీసీఆర్‌పీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా టీ సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పీ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా సేవ్యనాయక్, జీ సురేశ్, ఎం మొగులయ్య, కోశాధికారిగా ఎం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా రామ్‌కుమార్, కార్యదర్శులుగా భాస్కర్, వీరయ్య, టీ వెంకటరత్నం, ముఖ్య సలహాదారుడిగా గంగుల కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలిగా రాధారెడ్డి, కార్యదర్శిగా నవనీతరెడ్డి, ఎం నిర్మలాదేవిని ఎన్నుకున్నారు. సీఆర్పీలను క్రమబద్ధీకరించాలని, అంత వరకు పేస్కేల్‌ను అమలుచేయాలని సంతోశ్‌కుమార్ డిమాండ్ చేశారు.

సాధార